జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

రంగారెడ్డి | సోమవారం 14 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 75 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com




### మ్యాపింగ్ చేయలేదా.. సాఫ్ట్‌వేర్ లోపమా?

### సర్--2002 ఓటు వివరాలిచ్చినా అన్‌మ్యాప్డ్ ఓటర్లుగా నోటీసులు

### మళ్లీ మ్యాపింగ్‌కు చాన్స్ లేక విచారణకు వెళ్లక తప్పని పరిస్థితి

# నిర్లక్ష్యమా... లేకపోతే...



హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ(సర్)--2026లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలో ఓటర్లు.. సర్--2002 ఓటర్ల జాబితాలోని తమ/తమ బంధువుల ఓటు వివరాలను నమోదు చేస్తే సరిపోతుంది..ఆపై వారు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం పదేపదే పేర్కొంది. 'సర్'రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు సైతం ఇదే హామీ ఇచ్చింది. మరోవైపు ఎన్యూమరేషన్ ఫారంలో సర్--2002 జాబితాలోని వివరాలు ఇచ్చినా, పెద్ద సంఖ్యలో ఓటర్లను అన్‌మ్యాప్డ్ ఓటర్లుగా గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పుడు మ్యాపింగ్ చేసుకునే అవకాశం లేదని బీఎల్‌ఓలు చెప్పడంతో ఓటర్లు విచారణకు హాజరుకాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సర్--2026లో భాగంగా ప్రకటించిన ఓటర్ల జాబితాలో 2,64,87,213 మంది ఓటర్లు ఉండగా, వారిలో 92,87,577 మంది (35.06%) ఓటర్లకు నోటీసులు జారీ చేసి విచారించే ప్రక్రియ కొనసాగుతోంది. చివరిసారిగా 2002లో 'సర్'నిర్వహించి రూపొందించిన ఓటర్ల జాబితాలో తమ పేరు/తల్లిదండ్రుల పేరు/వారి తల్లిదండ్రుల పేరు ఉన్నట్టు ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయాల్సి ఉండగా, 32,36,659 మంది ఓటర్లు ఈ వివరాలు ఇవ్వకపోవడతో వారిని అన్‌మ్యాప్డ్ ఓటర్లుగా గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నట్టు ఎన్నికల యంత్రాంగం ప్రకటించింది. ఇక ఫారంలో సర్--2002 వివరాలను నమోదు చేసినా, ప్రస్తుత ఓటు వివరాలతో పోలిస్తే వ్యత్యాసాలుండడంతో మరో 60,50,918 మంది ఓటర్లకు సైతం నోటీసులు జారీ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా రామాసిపల్లి మైసమ్మ బోనాలు



వేలాదిమంది భక్తుల నడుమ రామసిపల్లి బోనాల జాతర

పోతురాజుల నృత్యాలతో మారుమ్రోగిన వెల్జాల్

మైసమ్మ బోనాలకు పోటెత్తిన భక్తజనం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# నరేంద్ర మోదీ ప్రగతి పాలనకు ఆకర్షితులై బీజేపీలోకి భారీగా చేరికలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** డీకే అరుణ, కొండా విశ్వేశ్వరరెడ్డి, రవికుమార్ యాదవ్,వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన రామకృష్ణనగర్ కాలనీకి చెందిన 800 మంది యువకులు, మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పాలనకు ఆకర్షితులై శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. మదీనాగూడ డివిజన్ రామకృష్ణనగర్ కాలనీకి చెందిన యువకులు, మహిళలు హాఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష-మహేష్ యాదవ్, ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా



### డ్వాక్రా సంఘాల్లోని

# మహిళలపై వేధింపులు?

### మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమా..!

### బాధ్యతలు మరిచి అసభ్యకరమైన మాటలేంటి




**తాండూరు సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :-** గత 20 ఏళ్లకు పైగా మహిళలల్లో చైతన్యం రావాలనే మాటల కు అర్థం లేకుండా పోతుంది. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని ఓ మండలానికి చెందిన పెద్దమనిషీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన తానే ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గత 20 సంవత్సరాల నుంచి డ్వాక్రా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే కొన్ని సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యతల్లో ఉన్న వ్యక్తి తమ పరిధిని దాటి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే

# రైతాంగ పోరాట స్ఫూర్తితో.. ప్రజా ఉద్యమాలు

**ప్రజా సమస్యలపై పోరాటాలను బలోపేతం చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య**




**చేవెళ్ల, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. చేవెళ్ల అంబేద్కర్ భవన్‌లో ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి అధ్యక్షతన జరిగిన సభలో జంగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, పేదలు పోరాడారని గుర్తుచేశారు. ప్రజలు ఐక్యంగా పోరాడితే ఎలాంటి దోపిడీ వ్యవస్థనైనా ఎదుర్కోవచ్చనే స్ఫూర్తిని ఈ పోరాటం ఇచ్చిందన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు తప్పడం లేదని జంగయ్య తెలిపారు. వ్యవసాయ, భవన నిర్మాణ, ఆటో, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, కూలీలు, పేదలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించడమే అమరులకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, కౌలు సంఘం రాష్ట్ర నాయకుడు సుబన్‌రెడ్డి, ఏఐకేఎస్ నాయకుడు సుధాకర్‌గౌడ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మక్బూల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, మండల కార్యదర్శులు, సత్తి రెడ్డి, శ్రీనివాస్ పాలమాకుల శ్రీశైలం సుధీర్, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, హనుమంతు లలిత, వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడీల ఆరాధ్య దైవం రాందేవ్ బాబా

**రాందేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద్ మీర్జా**

**19 సంవత్సరాల నుండి ఈ పాదయాత్ర కొనసాగుతుంది**

**సీఐ నాగార్జున రెడ్డిని శాలువాతో సన్మానించిన మార్వాడి సంఘం సభ్యులు**

**గతంలో పదిమందితో మొదలుపెట్టిన యాత్ర ఇప్పుడు 500 మందికి చేరింది**





**కొత్తూరు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** మార్వాడీల ఆరాధ్య దైవం రాందేవ్ బాబా అని రాందేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద్ మీర్జా అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో రాందేవ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో రాందేవ్ బాబా జన్మదిన సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ నుండి 500 మందితో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డిని శాలువతో ఘనంగా మార్వాడి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మార్వాడి సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఈ యాత్ర సుమారు 19 సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ యాత్రలో మార్వాడి సంగమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పాల్గొంటారని వారు చెప్పారు. ఈ సంవత్సరం భారీ మొత్తంలో అన్ని రాష్ట్రాల వారు కలిసి కొత్తూరు నుండి శివరాంపల్లి వరకు యాత్ర కొనసాగించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాబా రాందేవ్ భక్తులు డీజే పాటలతో పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం సభ్యులు నిర్మల్, డాదిచ్,సజన్లాల్,సంక్ల,మనోజ్, వైష్ణవ్,హరిలాల్ శర్మ,నేమి చంద్, కచ్చు,సునీల్,గాలోత్, ఔర్,దినేష్ శర్మ,కలరామ్,గోదార,అశోక్ పటేల్,మూలారం, పవన్ శర్మ, చేతన్ శర్మ, భీమ్ కుమార్, శ్యామ్,బాన్వర్లాల్ శర్మ,లక్ష్మీకాంత,రాహుల్,సునీల్,సుజిత్,పంకజ్,శంకర్,బుదారం,రామ్ నివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు.. స్మార్ట్ కార్డు!

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం**

**చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**

**పామేన వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**





**చేవెళ్ల, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. పామేన వార్డులో కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డులో 481 స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ఫరిన్ ఖదీర్ పాషా, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ టెక్కులపల్లి శ్రీనివాస్ యాదవ్, విజయ్, ధవల్గారి నరేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రశాంత్, సాయి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

**ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి వేడుకలు నిర్వహించాలి**

**భక్తిశ్రద్ధలు, ఐక్యతతో పండుగను జరుపుకోవాలి**

**గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలి**

**ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:** విఘ్నాలకు అధిపతి అయిన శ్రీ వినాయకుడి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలు, ఐక్యత, సోదరభావంతో ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లోని కష్టాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రతి ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా ప్రజలు, యువత, ఉత్సవ కమిటీలు ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా భద్రతా చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రోత్సహిస్తూ, పర్యావరణ హితంగా



వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు .విఘ్నేశ్వరుడి దీవెనలతో ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురా రోగ్యాలుసుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మధుయాష్కీ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి :** ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏ ఐ పీ సీ ) నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన మధుయాష్కీ గౌడ్ ను అభినందించిన కాంగ్రెస్ నాయకులు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) నూతన చైర్‌పర్సన్‌గా నియమితులైన మధుయాష్కీ గౌడ్‌ను మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయనకు అభినందనలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ విభాగం అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని వారు పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే మనోహరన్న కృషితో

**బషీరాబాద్ మండలానికి విద్యుత్ బ్రేక్‌డౌన్ కష్టాలకు చెక్!**

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు**

**బషీరాబాద్ మండల ప్రజలు సంతోష వ్యక్తం చేశారు**






**బషీరాబాద్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** ఏళ్ల తరబడి విద్యుత్ బ్రేక్‌డౌన్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బషీరాబాద్ మండల ప్రజలకు త్వరలో ఊరట.గత కొంతకాలంగా తాండూర్ మెయిన్ సబ్‌స్టేషన్ నుంచి బషీరాబాద్‌కు విద్యుత్ సరఫరా కొనసాగేది, పాత విద్యుత్ స్తంభాలు, వ్యవసాయ పొలాల మధ్యనుంచి విద్యుత్ లైన్ ఉండటంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతారయం. అగ్గనూర్--బషీరాబాద్ నూతన రహదారి వెంబడి, కాశీంపూర్ నుంచి బషీరాబాద్ వరకు నూతన 33/11 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి, ఏళ్లుగా ఎదుర్కొంటున్న బ్రేక్‌డౌన్ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రజల అవసరాలను గుర్తించి... సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఎమ్మెల్యే మనోహరన్న లక్ష్యం. ఎన్నో ఏళ్లగా విద్యుత్ ఎదుర్కొంటున్న బ్రేక్ డౌన్ కష్టలను శాశ్వత పరిష్కారం లభించినందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బషీరాబాద్ మండల ప్రజలు, సంతోష వ్యక్తం చేశారు.

# ఆదిభట్ల విద్యుత్ లైన్మెన్ కృష్ణపై పోలీసులకు ఫిర్యాదు!

**అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**గతంలోనూ అదే మీటరు ఎత్తుకెళ్లాడని ఆరోపణ!**




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు ఇందిరమ్మ కాలనీలో, లైన్మెన్ కృష్ణ, తమ ఇంటి విద్యుత్ మీటర్ దొంగతనం చేశారంటూ ఆరోపిస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళ. ఆదిభట్ల విద్యుత్ లైన్మెన్ కృష్ణ మరో ఇద్దరు ఆంధ్రప్రభ రిపోర్టర్ లక్ష్మయ్య, ఐ న్యూస్ రిపోర్టర్ అంజిలతో కలిసి, సదరు మహిళ యొక్క ఇంట్లో ఎవరు లేని సమయం చూసి, ప్రహరీ గేటుకు తాళం వేసి ఉన్నా అక్రమంగా గోడ దూకి విద్యుత్ మీటర్ దొంగతనం చేశారంటూ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో ఇలాగే లైన్మెన్ కృష్ణ, ఈ యొక్క మహిళ ఇంటికి అమర్చిన విద్యుత్ మీటరును ఎత్తుకెళ్లడంతో, అతని పై అధికారులైన విద్యుత్ ఏడి ఏఈలకు ఫిర్యాదు చేయగా, ఆ యొక్క విద్యుత్ మీటరును, మళ్లీ యధా స్థానంలో ఆ ఇంటి గోడకు అమర్చడం జరిగింది. మళ్లీ విద్యుత్ మీటర్ ఎత్తుకెళ్లిన, లైన్మెన్ కృష్ణ మరో ఇద్దరి జర్నలిస్టులతో కలిసి కుమ్మక్కై ఇలాంటి దుర్మార్గానికి వడికట్టాడని, సదరు మహిళా ఇంటిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ మీటర్ వెతికెళ్ళిన వారిపై చట్టపరిమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన మహిళలకు, పోలీసులు దర్యాప్తు చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆమె తెలిపారు.

# మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి

**చేవెళ్లలో ఉచితంగా మట్టి గణేశ విగ్రహాల పంపిణీ**



**చేవెళ్ల సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేవెళ్లలో నిర్వహిస్తున్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని రాష్ట్ర పర్యావరణవేత్త రామకృష్ణారావు ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మట్టి విగ్రహాలను తీసుకెళ్తున్నారు. ఇప్పటికే సుమారు 850 మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని, పర్యావరణానికి హాని కలుగుతోందని రామకృష్ణారావు పేర్కొన్నారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం నీటిలో సులభంగా కలిసిపోవడంతో కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. మరిన్ని విగ్రహాల పంపిణీ కొనసాగుతున్నందున మట్టి వినాయక విగ్రహాలు కావాల్సిన భక్తులు హనుమాన్ టెంపుల్ ప్రాంగణానికి వచ్చి ఉచితంగా పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఢ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్,సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్లోని కళ్యాణపురి కాలనీ రాఘవేందర్ నగర్ కాలనీ ఈస్ట్ కళ్యాణపురిలో కాలనీల అసోసియేషన్ ల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ,ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కళ్యాణ్ పూరి,రాఘవేందర్ నగర్ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురి సాయిరాం నగర్ కాలనీల అసోసియేషన్లు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో కాలనీ సభ్యులకు మట్టి వినాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అన్నారు,పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈనాడు పర్యావరణాన్ని మనము కాపాడితే పర్యావరణం మన భావి తరాలను కాపాడు తుందని అన్నారు.గత ప్రభుత్వం లో కేసీఆర్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకాన్ని తగ్గించాలన్న ఒక గొప్ప సంకల్పం తో మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిహెచ్ఎంసి ద్వారా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా జిహెచ్ఎంసి 150 డివిజన్లో డివిజన్ కి సుమారు 5000 మట్టి విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టేదని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత, మహిళలు గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమం లో కళ్యాణ్ పూరి వెల్ఫేర్





అసోసియేషన్ అధ్యక్షులు వికాస్, జి ఎస్ గణేష్, మాధవి, శ్వేత, స్వప్న, ఏఎస్ఎన్ మూర్తి శంకర్, ప్రదీప్, వారి కమిటీ సభ్యులు రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు టి జి గౌడ్ , మాజీ అధ్యక్షులుమోహన్ రెడ్డి, రాజేశం, అదేవిధంగా ఈస్ట్ కళ్యాణపురి సభ్యులు రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు ముకుంద రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్,అదేవిధంగా కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# “పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలి”

“శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ”

“ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలు అందజేసిన సూరారం సీఐ బాలరాజు”




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూరారం సీఐ బాలరాజు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - కొంపల్లి వారి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూరారం కాలనీలో భక్తులకు ఉచిత మట్టి గణపతుల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూరారం సీఐ బాలరాజు చేతుల మీదుగా భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ బాలరాజు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించి పూజించుకోవాలని, పండుగను శాంతి సామరస్యాలతో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. సమాజ హితం కోసం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సంఘ అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యంతో కలుషితమైపోతున్నాయని, వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన జలాలు మరింత విషతుల్యమయ్యే ప్రమాదం ఉందని, అందుకే ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో గత కొన్నేళ్లుగా తమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గణేష్ నవరాత్రులు వినోదం కోసం కాకుండా భక్తి ప్రవృత్తులతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇందులోభాగంగా సూరారం కాలనీ లోని వాసుదేవ ఆశ్రమం లో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మహిళా సభ్యురాలు గీతాశ్రీధరాచార్యులు, రాచపూడి శ్రావణి ల చేతులమీదుగా భగవద్గీత అభ్యాసకులకు మట్టి విగ్రహాలను అండజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రాంబాబు, హరి రాఘవేంద్ర, కనపర్తి సాయిరామ్, గడ్డం గోవర్ధన్ రావు, రామకృష్ణ శర్మ, రాచపూడి ప్రభాకర్, కోడూరి జగదీష్, సుబ్బలక్ష్మి సంజీవరావు, దివాకర్, చందు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది రాకేష్, జే ఎస్ ఆర్ అసోసియేషన్ గ్రూప్ సభ్యులు కిరణ్ సాయి, విశాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్

రావులపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**చేవెళ్ల, సెప్టెంబరు 13 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మెడికవర్ ఆస్పత్రి, హైటెక్సిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ, గైనకాలజీ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 2డీ ఎకో, కంటి పరీక్షలు కూడా చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. మెడికవర్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి కిరణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ లీడియా, సీనియర్ మార్కెటింగ్ అసోసియేట్ వి. శ్రీనివాస్ శిబిరంలో పాల్గొన్నారు. వివిధ అనారోగ్య సమస్యలకు సంబంధించిన మందులను రోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూష అంజన్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, జి. మల్లీశ్వరి హనుమంత్, కుమ్మరి గోపాల్, మాజీ ఉపసర్పంచ్ పి. నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి. హనుమంత్‌రెడ్డి, బుద్ధనోల కుమార్, సి. అశోక్, గజ్జలి యాదయ్య, బుద్ధనోల కృష్ణప్రసాద్, గోటూరి విజయ్‌కుమార్, బేగరి బాలరాజ్, బేగరి రవీందర్, పల్లె శ్రీశైలం, కిష్టాపురం శ్రీనివాస్, సుబాన్‌రెడ్డి, పల్లె వెంకటేష్, సి. మాణిక్యం, గోపాల్‌గౌడ్, బి. విఠలయ్యగౌడ్, సి. నర్సింహులు, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బేగరి యాదయ్య, గోటూరి రామ చంద్రయ్యగౌడ్ చిన్న, కర్రె విఠల్, గోటూరి శ్రీనివాస్, కావలి గోపాల్, బూర్ల మల్లేష్, గుండ్రంతి కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 22ఏ లో ఉన్నటువంటి పలు కాలనీలా ప్లాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొలగిస్తానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గంలోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి యొక్క స్థలాలను 22/ఏ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవచ్చారు.అదేవిధంగా కాలనీలలో నెలకొన్న అంతర్గత రోడ్లు డ్రైనేజీ మరియు కమ్యూనిటీ హాల్ లో నిర్మాణాన్ని చేపట్టాలని వారికి వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 22 ఏ ప్రొహిబిటెడ్ జాబితాలో కొన్ని వేల ఎకరాల భూములను మరియు ప్లాట్లను చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆ జాబితా నుండి మీ యొక్క ప్లాట్లను తొలగించేందుకు తక్షణమే రెవెన్యూ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోతానని అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క ప్లాట్లను ఆ జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా పలువురు వినాయక పూజ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# కొలన్ సులోచన మృతికి కాల్వ సుజాత సంతాపం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లిలికొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన ఈ నెల 9 వ తేదీన అకాల మరణం చెందడంతో, ఈరోజు ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కొలన్ హన్మంత్ రెడ్డి పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారుఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన

గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ ముఖ్య నాయకులతో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.సమావేశంలో ప్రధానంగా సర్ ఓటరు నమోదు కార్యక్రమంలో ఓట్లు కోల్పోయిన వారికి అండగా నిలిచి,నోటీసులు అందుకున్న వారికి సరైన అవగాహన కల్పించి,అవసరమైన గుర్తింపు పత్రాలతో సంబంధిత బిఎల్ఓ లు అధికారుల వద్ద వారి ఓటు హక్కు కోల్పోకుండా పర్యవేక్షించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. అవగాహన లేని ప్రజలకు అవసరమైన సమాచారం అందించి,వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాలువతో సత్కరించిన ఆకారపు అరుణ్ పటేల్

ఆర్యవైశ్య నిర్మాణ భవనం భూమి పూజ



**ఉప్పల్, సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి :**ఉప్పల్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య నిర్మాణ భవనం భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి, సంక్షేమాని కి ముఖ్యమంత్రి నాయకత్వం లో మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు.

# సీఐ మద్ది మహేందర్ రెడ్డికి ఘనంగా సన్మానం

సన్మానించిన భూదాన్ బోర్డు చైర్మన్ రాజేందర్ రెడ్డి

క్రిస్టియన్ నాయకులు చెరుకూరి రాజు




**యాచారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ సివిల్ ఫోర్స్ పోలీస్ ఆఫీసర్స్ సెక్రటరీగా ఎన్నికైన ఇన్స్పెక్టర్ మద్ది మహేందర్ రెడ్డిని భూదాన్ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, క్రిస్టియన్ నాయకులు చెరుకూరి రాజు కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మహేందర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహేందర్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు.

# అంగరంగ వైభవంగా రామాసిపల్లి మైసమ్మ బోనాలు

వేలాదిమంది భక్తుల నడుమ రామసిపల్లి బోనాల జాతర
పోతురాజుల నృత్యాలతో మారుమ్రోగిన వెల్జాల్
మైసమ్మ బోనాలకు పోటెత్తిన భక్తజనం
ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






**తలకొండపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ శివారులో కొలువైన శ్రీ రామసిపల్లి మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేలాదిమంది భక్తుల నడుమ బోనాల పండగ సంబరాలు ఘనంగా సాగాయి. పోతురాజుల నృత్యాలు,డప్పు వాయిద్యాలతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.తెల్లవారుజాము నుండే మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పట్టు,వస్త్రాలు ధరించి తలపై బోనాల ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు రృుకున్నారు.వెల్జాల్,వెంకటాపూర్,జగబోయినిపల్లి,వేముల,అంతారం,చౌదర్‌పల్లి,మాదాయిపల్లి,మిడ్జిల్ తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకుని బండ్లు తిప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,వర్షాలు సకాలంలో కురవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ,మైసమ్మ తల్లి దయతో ప్రజలందరికీ మేలు జరగాలి కోరారు.రైతులు సంతోషంగా ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని వేడుకున్నారు.ప్రతి ఏటా వేలాదిమంది భక్తుల సమక్షంలో జరిగే ఈ జాతర చాలా పవిత్రమైనదిని తెలిపారు. మైసమ్మ తల్లి చల్లని చూపు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో,అన్నదమ్ముల్లాకలిసి ఉండాలని కోరుకుంటున్నాను" అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్,టాస్క్ సీఈఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి,వెల్జాల్ గ్రామ సర్పంచులు వారణాసి రాములమ్మ,వివిధ గ్రామాల సర్పంచులు గొల్ల సుధాకర్,బురుజు పుష్పమ్మ అంజన్ రెడ్డి,భారతమ్మగోపాల్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్,నాయకులు వారణాసి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ అంబాజీ,పయ్యావుల రమేష్ యాదవ్,నాయకులు శ్రీనివాసమూర్తి,అజీజ్,విష్ణువర్ధన్ యాదవ్,రాఘవేందర్ గౌడ్,కృష్ణ గౌడ్,నరసింహ,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజఫర్,హనుమాన్,మార్కెట్ డైరెక్టర్ వెంకటరెడ్డి,జుట్టు తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వి జగదీశ్వర్ గౌడ్ నల్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి లోని పీజేఆర్ స్టేడియంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒ టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు అవగాహన సదస్సు,గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ హాజరై కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకోవడం వల్ల తెలంగాణ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలను పొందవచ్చని అన్నారు. ప్రమాద మరణానికి రూ.6 లక్షలు, సహజ మరణానికి రూ.1.30 లక్షలు ం అంత్యక్రియల ఖర్చు, వైకల్యానికి రూ.5 లక్షల వరకు సాయం, ఆడబిడ్డ పెళ్లికి రూ.30,038, ప్రసూతి సాయం రూ.30,038, ఉచిత వైద్యం, ఈ స్ ఐ,ఈ పి ఫ్,పిల్లలకు స్కాలర్ షిప్,ఉచిత టూల్ కిట్లు,నైపుణ్య శిక్షణ వంటి ప్రయోజనాలు లేబర్ కార్డు ద్వారా లభిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వీర బొమ్మ రమేష్,లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్,ఉయ్యూరు శ్రీదేవి,డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి,లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ముద్దంగుల తిరుపతి లేబర్ సెల్ శేర్లింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కట్ల శేఖరరెడ్డి,వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజక వర్గం లేబర్ సెల్ జనరల్ సెక్రెటరీ బి.నాగరాజు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ సెక్రెటరీ నగరపు జాన్సన్,లేబర్ సెల్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,లేబర్ సెల్ శేర్లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు పల్లె వెంకటరెడ్డి లేబర్ సెల్ చందనగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంత, ఉపాధ్యక్షురాలు నజియా బేగం, మూర్తి, మాణిక్యం, రాబర్ట్, రమేష్,గోపాల్ ,శాంతమ్మ, ఐ న్ టీ యూ సి, లేబర్ సెల్, కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన గుండోజి రంగదాసు విగ్రహం ఏర్పాటు చేసి తీరుతాం

బండ రావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** తన ఇంటిని బడిగా మార్చే ఎందరికో ఓనమాలు దిద్దించిన గొప్ప వ్యక్తి, దొరలు దేశ్ ముఖ్, పటేల్ పట్వారి వ్యవస్థ ఆగడాలకు ఎదురొడ్డి నిలబడిన వీరుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత గుండోజి. రంగదాసు అందించిన సేవలకు గుర్తుగా బండ రావిరాల గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ ముందుకు వచ్చి తమ సహకారం అందిస్తుంటే గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కొందరు కుల వివక్ష చూపిస్తూ మంగళి కులానికి చెందిన వ్యక్తి విగ్రహాన్ని గుడి వెనుక వైపు ఎలా ఏర్పాటు చేస్తారని ఆరోపిస్తూ విగ్రహం ఏర్పాటును అడ్డుకునేందుకు తమ శాయశక్తుల ప్రయత్నిస్తున్నారని బండ రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం బండ రావిరాల గ్రామంలో గుండోజి రంగదాసు విగ్రహం ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన గ్రామస్తుల అభిప్రాయ సేకరణలో ఆయన గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో రాజకీయాల కతీతంగా తాను సర్పంచ్ కాకముందు, ఇప్పుడు విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటున్న మాజీ సర్పంచ్ కవాడి,శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఒలుగు,అర్జున్, మాజీ వార్డు సభ్యులు బంగారు శివకుమార్ ల సమక్షంలో తాము గుండోజి రంగదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. అప్పుడు పార్టీలకతీతంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సమ్మతమేనని ఆయన చేసిన సేవలు ఎంతో గొప్ప వని పొగిడిన వారే నేడు ఆయన విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటున్నారన్నారు. విగ్రహం ఏర్పాటును అడ్డుకునేందుకు వారు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆ ఫిర్యాదులు అతను మంగలి కులానికి చెందిన వాడని అతని విగ్రహాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారని,అతడి కులం మంగలి కాబట్టి ఆయన కులవృత్తిని కొనసాగించారని, గౌడ కులానికి చెందిన సోదరులు కల్లుగీయడం లేదా, ముదిరాజ్ కులానికి చెందిన సోదరులు చేపలు పట్టడం లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. మంగలి అంటూ ఆయన కులాన్ని ఎత్తిచూపుతున్న స్థానిక కాంగ్రెస్ నాయకులకు మంగలి రంగదాస్ కు చెందిన భూమిలో గుడిని నిర్మించినప్పుడు ఆ భూమి మంగలి కులానికి చెందిన వ్యక్తిదని, మంగలి రంగదాస్ కు చెందిన పోరంబోకు భూమి అని గ్రామపంచాయతీ అర్ధ ఎకరం భూమి తీసుకొని ఆ భూమిలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు ఆయన విగ్రహాన్ని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు ఆ భూమి మంగలి కులం వారిదని తెలియదా అంటూ సూటిగా ప్రశ్నించారు. చనిపోయిన మంగలి రంగదాస్ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయవద్దని అడ్డుకుంటున్న మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్, చనిపోయిన తన తండ్రి పేరు మీద బస్టాండ్ కట్టించడం జరిగిందని, మరి అందరికీ ఒకే న్యాయం వర్తించదని ఆయన ప్రశ్నించారు. మంగలి కులం పేరుతో కుల వివక్షకు పాల్పడుతున్న వారిపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చాలామంది మంచివారు ఉన్నారని, నేను అందర్నీ అనడం లేదని కేవలం కొందరికి మాత్రమే నా మాటలు వర్తిస్తాయని, విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయాలని ఆలోచన తనకు ఉందన్నారు, కానీ కొందరు స్థానిక కాంగ్రెస్ నాయకుల వలన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రతిష్ట మసకబారుతుందన్నారు. కొత్త ప్రభాకర్ గౌడ్, కవాడి శ్రీనివాస్ రెడ్డి లు తన మాటలు జాగ్రత్తగా వినాలని గత గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం దళితుడు సర్పంచ్ గా గెలుపొందాడని జీర్ణించుకోలేని మీరు నాడు జాతర పండుగ ను నిలిపివేశారన్నారు.నేడు మంగలి రంగదాస్ విగ్రహం ఏర్పాటుకు అడ్డు తగులుతున్నారు. ఖబడ్దార్ గతంలో మీరు చేసిన అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి మీ బండారం బయట పెడతానన్నారు.మీ భార్య సర్పంచ్ గా,వైస్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించిందని,మీరు సర్వే నెంబర్లను మార్చి అవకతవకలకు పాల్పడిన విషయాలను వెలుగులోకి తీసుకువస్తానన్నారు. తాను ఎవరికి భయపడే ప్రసక్తే లేదని ప్రజాస్వామ్య బద్ధంగా గ్రామ ప్రజల అంగీకారంతో విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్నానన్నారు. రంగదాసు మంగలి వాడు అని అతడు చదువు చెప్పలేదని నీవు అంటున్నావు, కానీ మీ చిన్నానలు పెదనాన్నలు ఇక్కడకు వచ్చి మా నాన్నలకు తాతలకు చదువు చెప్పారని ఎలా చెబుతున్నారో ఒకసారి ఆలోచించాలి అన్నారు. త్వరలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలుస్తామని, ఆయన చేతుల మీదుగానే విగ్రహం ఏర్పాటు చేయిస్తామని కంది కంటి విజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అధైర్య పడకండి ఆదుకుంటాం షార్ట్ సర్క్యూట్ తో నష్టపోయిన కుటుంబ సభ్యులకు ఆ ధైర్యాన్ని అందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** 125 - గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్లో ఈనెల 11వ తేదీన సాయంత్రం 7.00 గంటలకు ఇంట్లో జరిగిన ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన బాధితుడు రెడ్డి ల్యాబ్స్ శ్రీనివాస్ ఇంటిని ఈరోజు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్థానిక నాయకులతో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకస్మాత్తుగా జరిగిన విద్యుత్ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన శ్రీనివాస్ అధైర్యపడవద్దని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తీవ్రంగా నష్టపోయిన బాధితులు శ్రీనివాస్ కు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని ఫోన్ ద్వారా అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటామని, విద్యుత్ అధికారులతో చర్చించి బాధీతుడికి నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ జూటూరు కీర్తి రెడ్డి పిలుపు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎర్రగడ్డలోని రాయల్ గార్డెన్స్ వద్ద అదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యక్రమం.బిజెపి,గణేష్ ఉత్సవ కమిటీ నేతలతో కలిసి స్థానికులకు మట్టి విగ్రహాలు పంపిణి చేసిన జూటూరు కీర్తి రెడ్డి.కామెంట్స్ఆది దేవుడు

**వినాయకుడిని భక్తి శ్రద్దలతో పూజిద్దాం.**

నవరాత్రులపాటు ప్రజలంతా భక్తి శ్రదాలతో, నియమ నిష్ఠలతో పూజించాలి.
వినాయకుడిని మట్టితో చేసి,పత్రి (రకరకాల ఆకులు) ఒ పువ్వులతో పూజించడం మన సాంప్రదాయం.ఆచార సంప్రదాయాలు మరవొద్దుబిపర్యావరణ రక్షణ మనందరి ధర్మం ఈ పండుగలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్రమాదకరమైన రసాయన రంగులతో చేసిన విగ్రహాలు పరిపాటిగా మారాయి.ఇలాంటి రసాయననాలతో తయారు చేసిన వల్ల విగ్రహాల వాళ్ళ నీరు, పర్యావరణం కలుషితమవుతాయి మనమంతా భక్తి శ్రద్దలతో మట్టి గణపతిని ఆరాధించడం వల్ల దైవానుగ్రహంతో ప్రకృతిని పరిరక్షించుకుంటాం.నిజమైన భక్తి ఆడంబరాల కంటే మట్టితో చేసిన స్వామిని భక్తితో పూజించడమే వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైనడి.మట్టి వినాయకుడినే ప్రతిష్టించి పూజిద్దాం,పర్యావరణాన్ని పరి రాక్షిద్దామని కీర్తి రెడ్డి పిలుపునీ ఇచ్చారు.

# పర్మయ్య కుటుంబానికి నాయకుల పరామర్శ

మృతికి సంతాపం.. కుటుంబ సభ్యులకు ఓదార్పు



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు, చేవెళ్ల నమస్తే తెలంగాణ విలేకరి ప్రవీణ్‌కుమార్ తండ్రి బేగరి పర్మయ్య మృతి చెందడంతో ఆదివారం పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పర్మయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. చేవెళ్ల, ముడిమ్యాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, స్థానిక యువ నాయకుడు ఘనపురం తరుణ్, హైకోర్టు న్యాయవాదులు పల్లెబోయిన యాదవరాజు, ప్రసాద్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పర్మయ్య మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వేల్పుల భూషణం కుటుంబానికి ఆర్థిక సాయం



**శామీర్ పేట్, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన వేల్పుల భూషణం ఇటీవల మృతి చెందారు. ఆదివారం అలియాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో షామీర్పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ సమక్షంలో వేల్పుల భూషణం కుటుంబ సభ్యులకు రూ. 5000 వేలు ఆర్థిక సహయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఏలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి మున్నూరు కాపు సంఘం సభ్యులు ముందుకు వచ్చి ఆదుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు వైల ఎల్లయ్య, వైల నర్సింగరావు, కరుణాకర్, శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామములు భరతనాట్యం కూచిపూడి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం,కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి స్నేహ సాయి ప్రదర్శన లో ఆనంద నర్తన గణపతిమ్, దీనకరుణాకరిని,శారదా భుజంగం, బ్రహ్మంమొకటే, పరబ్రహ్మ సహచరిని అంశాలను ప్రదర్శించి మెప్పించారు.కూచిపూడి నృత్య ప్రదర్శనలో నళినిమయి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో ఓం నమశ్శివాయ, అలమేలుమంగా,ముద్దుగారే యశోద, చిదంబేశ్వర, తాండవ నృత్యకారి, రామచంద్రయ్య, తిల్లాన, మహేశ్వరి, శివాష్టకం, సరస్వతి స్తుతి,శంకర శ్రీగిరి అంశాలను కళాకారులూ నిత్య, వైష్ణవి,అన్విత, యశస్వి, దియా,వేద్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# స్థానిక సమస్యలను ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన ఎల్‌బీనగర్ వాసులు



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** ఎల్‌బీనగర్‌కు చెందిన స్థానికులు ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ను కలిసి తమ ప్రాంతంలో నెలకొన్న స్థానిక సమస్యలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకుంటామని ముద్దం నర్సింహా యాదవ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నర్సింహా యాదవ్ తెలిపారు.కార్యక్రమంలో లూయిస్ -- ప్రెసిడెంట్, నిరంజన్ -- వైస్ ప్రెసిడెంట్, సతీష్ -- జనరల్ సెక్రటరీ, సింహం -- జాయింట్ సెక్రటరీ, వేణు -- ట్రెజరర్, రమేశ్వర్, శంకరయ్య, ఆర్. సంతోష్, ఎన్. సంతోష్, ఉమాపతి, శంకర్ గౌడ్, సురేష్ -- ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైదరాబాద్ టీ 30 టోర్నమెంట్‌లో థలైవాస్ జట్టు రన్నరప్

క్రీడాకారులను అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి :** కీసరలోని డీపీ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన టీఎస్ హైదరాబాద్ టీ 30 క్రికెట్ టోర్నమెంట్‌లో నరేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో థలైవాస్ జట్టు ఫైనల్‌కు చేరుకుని రన్నరప్‌గా నిలిచింది.ఈ జట్టుకు చెందిన క్రీడాకారులు ఎస్ సాత్విక్ గౌడ్ (కెప్టెన్), సాయి శ్రీకర్, సాయి భార్గవ్, రామ్ చరణ్, సుమంత్, మనీష్ టాటా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి ఫైనల్ వరకు అద్భుతంగా పోరాడారు. మ్యాచ్‌కు ముందు ఈ క్రీడాకారులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ జెర్సీలను స్పాన్సర్ చేసి ప్రోత్సహించారు. ఆయన అందించిన ప్రోత్సాహంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలో పాల్గొని జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లి రన్నరప్‌గా నిలిచారు. అనంతరం రన్నరప్ ట్రోఫీతో క్రీడాకారులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను అభినందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిమాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో మరింత కష్టపడి రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడల్లో మరింత ప్రతిభను కనబరిస్తే భవిష్యత్తు లో వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినాయకుడి విగ్రహం బహుకరణ



**ఉప్పల్,సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినాయకుడి విగ్రహాని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి అందజేసిన ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలడుగు సంపత్ కుమార్ గుప్తా,ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులు

# మామిడి ఆకులు కోస్తూ రెండో అంతస్తు నుంచి జారిపడి వ్యక్తి మృతి





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి పరిధిలో మామిడి ఆకులు కోస్తుండగా ప్రమాదవశాత్తు రెండో అంతస్తు నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. సాయిబాబా కాలనీ, సీతారాంపురానికి చెందిన పాలెం శ్రీనివాస్ రెడ్డి (57) ఆదివారం ఉదయం పండుగ సందర్భంగా మామిడి ఆకులు కోసేందుకు రెండో అంతస్తుకు వెళ్లారు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి తదుపరి చర్యలు చేపట్టారు.మృతిపై ఎలాంటి అనుమానం లేదని, ప్రమాదవశాత్తు రెండో అంతస్తు నుంచి పడిపోవడం వల్లే తన తండ్రి మృతి చెందారని మృతుడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ం

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్టు ఎస్సై ప్రియాంక రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున సుమారు 2.50 గంటల సమయంలో ప్రమాదానికి సంబంధించిన సమాచారం డయల్-100 ద్వారా అబ్దుల్లాపూర్ మెట్టు పోలీసులకు అందింది.వెంటనే పెట్రోలింగ్ మొబైల్-2 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హైదరాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై మయూరి వే బ్రిడ్జ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటుందని, గోధుమరంగు ఛాయతో ఉన్నాడని తెలిపారు. నలుపు రంగు ప్యాంట్, లుంగీ, నేవీ బ్లూ రంగు చొక్కా ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు.గుర్తుతెలియని వాహనం అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూ వ్యక్తిని ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై అధిక రక్తస్రావం కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై హెడ్ కానిస్టేబుల్ లక్మల్ల,రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇన్‌స్పెక్టర్ వై. అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులను సంప్రదించాలని ఎస్సై ప్రియాంక రెడ్డి కోరారు.

# ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి)** ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక సీఐ రుద్వీర్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ లో నివాసముంటున్న అల్లం దుర్గయ్య(47) చెత్త సేకరించుకుంటూ జీవిస్తున్నాడు. కాగా ఇతను గత మూడు సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. గత మూడు నెలల నుంచి షుగర్ వల్ల ఇంట్లోనే ఉంటున్నాడని చెప్పారు. ఇంట్లో ఉండడం వల్ల డిప్రెషన్కు గురై ఆదివారం ఉదయం సుమారు పదిన్నర గంటల తర్వాత తన టీవీఎస్ ఎక్సెల్ తీసుకొని ఇంట్లో నుంచి వెళ్ళిపోయి పతేపురం దగ్గర ఉన్న స్థలంలో తనతో పాటు తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకున్నాడని తెలిపారు. కాగా చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో మృతి చెందారని చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# తల్లి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సొంత నిధులతో గణేష్ మండపం నిర్మాణం

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని పిగ్లీపూర్ గ్రామంలోని సాయినగర్ టౌన్‌షిప్‌లో వినాయక మండపాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. పిగ్లీపూర్ సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి తల్లి కోట నిర్మలమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త కోట రామిరెడ్డి, కుమారుడు సుజాత--ప్రభాకర్ రెడ్డి, మనుమలు నికిత--రితీష్ రెడ్డి, సాయి తేజ రెడ్డి కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో మండపాన్ని నిర్మించారు. మండపం ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దుర్గం నరసింహ యాదవ్, వార్డు సభ్యులు జక్కుల శివకుమార్, జక్కుల ఝాన్సీ--ఆంజనేయులు, వర్ధన్--లావణ్య, హనుమంతు, జక్కుల పరమేష్, పంది మురళీకృష్ణ, కొండ రమేష్, కొలను హరిణి--మహేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులతో పాటు సాయినగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా కాలనీలో మండపాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తన తల్లి కోట నిర్మలమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులంతా కలిసి సొంత నిధులతో మండపాన్ని నిర్మించడం ద్వారా ఆమె జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. గ్రామంలో ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.




# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్..292 మందిపై కేసులు

సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసిపి జి నరేంద్ర



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మి న్,జి నర్హటందర.ఈ డ్రైవ్‌లో భాగంగా 292 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.240 ద్విచక్ర వాహనదారులు,12 ఆటోలు,40 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 248 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -30 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -14 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు.మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (07.09.2026 శీ 12.09.2026) లో 681 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.18 మందికి జరిమానా, జైలు శిక్ష, 07 మందికి జరిమానా,సోషల్ సర్వీస్,656 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే సమక్షంలో హస్తం పార్టీలో బారి చేరికలు





**తలకొండపల్లి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలో కీలక చేరికలు చోటుచేసుకున్నాయి.స్వతంత్రంగా గెలుపొందిన పుల్సింగ్ తండా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్,ఉప సర్పంచ్ జర్పుల సురేష్ నాయక్ తో పాటు పాలక మండలి సభ్యులు,అలాగే పడమటి తండా ఉప సర్పంచ్ రాత్లావత్ కిషన్ ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందని ఉన్నారు.ప్రజల కోసం పనిచేసే నాయకులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ వైపు రావడం శుభపరిణామని పేర్కొన్నారు.తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మన లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాములు,వీరన్నపల్లి సర్పంచ్ రామ్ లక్ష్మణ్,మెదక్‌పల్లి సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్రాఘవేంద్ర యాదవ్,నాయకులు రేణు రెడ్డి,అవాంచ నర్సింహ రెడ్డి,యాదయ్య గౌడ్,మిన్నల డేవిడ్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కిషన్,నరేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ కుమార్,చిత్తరంజన్ దాస్,రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్ రమేష్ గౌడ్ కుటుంబానికి తోటి ఫోటోగ్రాఫర్ల చేయూత

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన ఫోటోగ్రాఫర్ల సంఘీభావం



**మొయినాబాద్ :సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామానికి సీనియర్ ఫోటో గ్రాఫర్ చేగూరి రమేష్ గౌడ్ ఇటీవల ఈ నెల 3వ తేదీన గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన దశదినకర్మ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి ఫోటోగ్రాఫర్ల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రమేష్ గౌడ్ మృతి చెందడంతో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర విషాదంలో ఉంది. ఈ నేపథ్యంలో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మొయినాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. అందరూ కలిసి తమ వంతు సహకారంగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ రమేష్ గౌడ్‌తో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి ఫోటోగ్రాఫర్ల సమాజానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. రమేష్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు, యువకులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

# ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి సీఎం పెద్దపీట



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన చిలుక మధుసూదన్‌రెడ్డి**

**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 13 ( ప్రజాజ్యోతి):** ఉప్పల్ బగాయత్‌లో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఁఆర్యవైశ్యుల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందించడం పట్ల మధుసూదన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా సామాజిక వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేలా భవనాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. తెలంగాణ అభివృద్ధి, హైదరాబాద్ నగర విస్తరణతో పాటు వివిధ వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని చిలుక మధుసూదన్‌రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం భవిష్యత్‌లో మరింత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అడ్డంకులు ఎన్ని వచ్చినా.. రంగదాసు విగ్రహం ఏర్పాటు చేసి తీరుతాం!

**కులవివక్షకు తావులేదు.. సేవా మూర్తుల చరిత్రను మరుగున పడనివ్వం**

**బండరావిరాల సర్పంచ్ కందికంటి విజయ్‌కుమార్**

**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు గుండోజి రంగదాసు విగ్రహాన్ని బండరావిరాల గ్రామంలో ఏర్పాటు చేసి తీరుతామని గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కులం, వృత్తి పేరుతో ఒక మహనీయుడి సేవలను తక్కువ చేసి చూడటం సరికాదని, మంగలి కులస్తులు సమాజానికి అందించిన సేవలు గర్వించదగ్గవని ఆయన అన్నారు.

ఆదివారం బండరావిరాల గ్రామంలో రంగదాసు విగ్రహం ఏర్పాటుపై గ్రామస్తుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తన ఇంటినే బడిగా మార్చి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన వ్యక్తి రంగదాసు అని కొనియాడారు. దొరలు, దేశ్‌ముఖ్‌లు, పటేల్--పట్వారీ వ్యవస్థల దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగస్వామ్యమైన పోరాట యోధుడి సేవలను భావితరాలకు గుర్తుండేలా చేయాల్సిన బాధ్యత గ్రామంపై ఉందన్నారు.

**వృత్తి కాదు.. సేవే గొప్పది**

రంగదాసు మంగలి కులానికి చెందినవాడని ఆయన విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించడం సరైన విధానం కాదని విజయ్‌కుమార్ అన్నారు. కులం ఎవరి గొప్పతనాన్నీ నిర్ణయించదని, సమాజానికి చేసిన సేవలే వ్యక్తి స్థాయిని నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. గౌడ సోదరులు కల్లుగీత వృత్తిని, ముదిరాజ్ సోదరులు చేపల వృత్తిని కొనసాగిస్తున్నట్లే మంగలి కులస్తులు తమ సంప్రదాయ వృత్తిని కొనసాగించడం గౌరవించాల్సిన విషయమేనన్నారు.మంగలి కులాన్ని తక్కువగా చూసే ఆలోచనలకు కాలం చెల్లిందని, కులవృత్తుల ద్వారా తరతరాలుగా సమాజానికి సేవలందించిన మంగలి కులస్తుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మంగలి కులంలో పుట్టడం రంగదాసుకు మచ్చ కాదని.. ఆయన చేసిన సేవలను గుర్తించకపోవడమే సమాజానికి మచ్చ అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**అప్పుడు ఒక మాట.. ఇప్పుడు మరో మాట ఎందుకు?**

2022లో రాజకీయాలకు అతీతంగా రంగదాసు విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన సమయంలో పలువురు నాయకులు ఆయన సేవలను ప్రశంసించారని విజయ్‌కుమార్ గుర్తుచేశారు. అప్పట్లో విగ్రహ ఏర్పాటుకు అంగీకారం తెలిపినవారే ఇప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేయడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు.

రంగదాసుకు సంబంధించిన భూమిలో ఆలయ నిర్మాణం జరిగినప్పుడు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆయనకు సంబంధించిన భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసినప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేయని వారు.. ఇప్పుడు విగ్రహం ఏర్పాటు విషయంలో మాత్రమే అభ్యంతరాలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

**అందరికీ ఒకే న్యాయం ఉండాలి**

ఎవరైనా నాయకుడి కుటుంబ సభ్యుల పేరుతో గ్రామంలో ప్రజా ఉపయోగకరమైన నిర్మాణాలు చేపడితే అభ్యంతరం లేనప్పుడు.. గ్రామానికి సేవ చేసిన రంగదాసు విగ్రహం ఏర్పాటుకు మాత్రమే అభ్యంతరాలు ఎందుకని విజయ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అందరికీ ఒకే న్యాయం, ఒకే గౌరవం ఉండాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో అనేక మంది మంచివారున్నారని, తన వ్యాఖ్యలు కొందరు స్థానిక నాయకులకు మాత్రమే వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

**రాజకీయాలకు అతీతంగా విగ్రహం**

రంగదాసు విగ్రహం ఏ ఒక్క కులానికో, పార్టీకో సంబంధించినది కాదని.. గ్రామ చరిత్రకు సంబంధించిన అంశమని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామస్తుల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

రంగదాసు విద్యాబోధన చేసిన విషయాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారని, అయితే ఆయన వద్ద తమ పూర్వీకులు చదువుకున్నట్లు చెబుతున్న విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. చరిత్రను రాజకీయ కళ్లద్దాలతో చూడకుండా.. నిజానిజాల కోణంలో చూడాలని హితవు పలికారు. త్వరలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విగ్రహ ఏర్పాటుపై చర్చించి, ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగేలా చర్యలు తీసుకుంటామని కందికంటి విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి శేరిలింగంపల్లి సిద్ధం!

**భారీస్థాయిలో జోన్ యంత్రాంగం ఏర్పాట్లు**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్‌లో వినాయక చవితి వేడుకలు, నిమజ్జన కార్యక్రమాలకు అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో, పర్యావరణహితంగా జరిగేలా నర్సింగి, పటాన్ చెరు, అమీన్ పూర్, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్ల పరిధిలో జోన్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.మట్టి గణపతుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు అధికారుల ఆధ్వర్యంలో 10 వేల పర్యావరణహిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం, నిమజ్జనం సజావుగా సాగేందుకు మొత్తం 30 ప్రాంతాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో 17 సహజ సిద్ధమైన చెరువులు, 8 బేబీ పాండ్స్, మరో 5 తాత్కాలిక కృత్రిమ కొలనులను సిద్ధం చేశారు. నిమజ్జన ప్రాంతాల వద్ద 70 మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచడమే కాకుండా, పారిశుధ్య లోపం తలెత్తకుండా షిఫ్టుల వారీగా ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని మోహరించారు. అన్ని వార్డుల్లోనూ విద్యుత్ దీపాల ఏర్పాటు పనులను ఇప్పటికే పూర్తి చేశారు.రంగంలోకి 152 భారీ వాహనాలు, క్రేన్లు..నిమజ్జనం వేగవంతంగా పూర్తి చేసేందుకుగాను యంత్రాంగం ఏకంగా 152 భారీ వాహనాలను రంగంలోకి దించింది. విగ్రహాల పరిమాణానికి అనుగుణంగా 18 లాంగ్ బూమ్ క్రేన్లు (30 టన్నులు), 10 స్టాటిక్ క్రేన్లు (15 టన్నులు), 24 మొబైల్ క్రేన్లతో పాటు 39 టిప్పర్లు, 25 మినీ టిప్పర్లు, 19 లాంగ్ బూమ్ ఎక్స్‌కవేటర్లు, 27 జేసీబీలను అందుబాటులో ఉంచారు.అందుబాటులో తాగునీరు,కంట్రోల్... రూమ్‌లు..నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా అప్రోచ్ రోడ్ల మరమ్మతులు, పూడికతీత,రంగులు వేయడం, కొలనుల్లో శుభ్రమైన నీటిని నింపే పనులు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తూనే, నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. రవాణాకు ఆటంకం కలగకుండా రహదారులపై విద్యుత్ లైన్ల తొలగింపు, చెట్ల కొమ్మల కత్తిరింపు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు.వేడుకలు సురక్షితంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసేలా అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నట్లు శేరిలింగంపల్లి జోన్ అధికారులు వెల్లడించారు.




# నరేంద్ర మోదీ ప్రగతి పాలనకు ఆకర్షితులై బీజేపీలోకి భారీగా చేరికలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** డీకే అరుణ, కొండా విశ్వేశ్వరరెడ్డి, రవికుమార్ యాదవ్,వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన రామకృష్ణనగర్ కాలనీకి చెందిన 800 మంది యువకులు, మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పాలనకు ఆకర్షితులై శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.మదీనాగూడ డివిజన్ రామకృష్ణనగర్ కాలనీకి చెందిన యువకులు, మహిళలు హాఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష-మహేష్ యాదవ్, ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, నూతనంగా పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.డీకే అరుణ మాట్లాడుతూ... దేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ గారు నిరంతరం శ్రమిస్తున్నారు. మోదీ పారదర్శక పాలన,సంక్షేమ పథకాలే ఈ రోజు వందలాది మంది స్వచ్ఛందంగా బీజేపీలో చేరడానికి ప్రధాన కారణం. మహిళల సాధికారత,యువతకు ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.నూతనంగా చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి."

కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు మార్పును కోరుకుంటున్నారు.రామకృష్ణనగర్ కాలనీ నుంచి 800 మందికి పైగా యువకులు, మహిళలు ఒక్కసారిగా బీజేపీలోకి రావడం శేరిలింగంపల్లిలో పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని చాటిచెబుతోంది. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..నరేంద్రమోదీ అభివృద్ధి, సంక్షేమ పాలన పట్ల ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందన్నారు. మదీనాగూడ రామకృష్ణనగర్ కాలనీ నుంచి 800 మంది యువకులు, మహిళలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం శేరిలింగంపల్లిలో పార్టీకి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. పార్టీలో చేరే వారిని భయపెట్టి బెదిరించడం సరికాదన్నారు 12 సంవత్సరాల నుండి 3 పార్టీలు మారిన ఎమ్మెల్యే ఆస్తులు అభివృద్ధి తప్ప నియోజక వర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు రాబోయే సీఎంసీ ఎన్నికల్లో 24 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రవికుమార్ యాదవ్ నాయకత్వంలో ఇంతటి భారీ చేరిక కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావడానికి ఈ చేరికలు ఎంతగానో తోడ్పడతాయి.పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు శ్యామల ప్రసాద్ రెడ్డి స్థానిక నాయకులు రాఘవేంద్రరావు, నాగుల్ గౌడ్,ప్రభాకర్ యాదవ్,సురేష్ కుర్మా, రమేష్ యాదవ్,మాణిక్ రావు,వినయ ,పద్మ, రాజు,జితేందర్ సత్యనారాయణ రాజు, సీతారామరాజు,రాజేష్ గౌడ్,గణేష్ ముదిరాజ్,లక్ష్మణ్,శివ,రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన్‌కు శంకుస్థాపన

**సీఎం రేవంత్ రెడ్డి ని సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** ఉప్పల్ బాగాయత్‌లో ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన్ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. ఆర్య వైశ్య సమాజ అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఈ భవన్ నిర్మాణం ఎంతో ప్రాధాన్యత కలిగినదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# మాదాపూర్ ఎక్సైజ్ పరిధిలో గంజాయి పట్టివేత..





మాదాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒరిస్సా ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న 2.545 కేజీల గంజాయిని పట్టుకున్నారు.డిడిఎఫ్ కుత్బుల్లాపూర్ మరో కేసులో 270 గ్రాముల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసుల్లో ప్రదీప్ గూగల్, షరీఫుల్ అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు.

**శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక బస్సుల తనిఖీలు..**

రాజేంద్రనగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శంషాబాద్ ప్రాంతంలో గోవా కర్ణాటక ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి బస్సులను తనిఖీలు చేశారు.

షాపూర్ గేట్ వద్ద బస్సులను అన్నింటిని తనిఖీలు చేసిన గంజాయి మద్యం బాటిళ్లు ఏమి పట్టుబడలేదు.ముందస్తు చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

# ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ,

**హాజరైన కాంగ్రెస్ నేతలు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య మహాసభ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగింది, ఆదివారం ఉప్పల్ భగాయత్ లో జరిగిన భూమి పూజ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ ఉప్పల్ కార్పొరేటర్ ముందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కామాక్షిపురం లో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు.ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి ) విగ్రహాల వల్ల నీరు, పర్యావరణం కలుషితం అవుతాయని ఆయన పేర్కొన్నారు.భావి తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయకుడినే ప్రతిష్టించి, పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ కిషోర్ మహిళా అధ్యక్షులు లక్ష్మి దినేష్ నవీన్ మల్లయ్య బాలయ్య అరుణ్ సాయి రంజిత్ రెడ్డి రఘు భాను చోటా రాజేష్ లింగం భాష వెంకటేష్ విజయలక్ష్మి సునీత సంధ్య ప్రవీణ పావని కిరణ్ మై యాకమ్మ కాలనీవాసులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల్లోని మహిళలపై వేధింపులు..?

**మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమా..!**

**బాధ్యతలు మరిచి అసభ్యకరమైన మాటలేంటి**

**తాండూరు సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :-** గత 20 ఏళ్లకు పైగా మహిళలల్లో చైతన్యం రావాలనే మాటల కు అర్థం లేకుండా పోతుంది. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని ఓ మండలానికి చెందిన పెద్దమనిషీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన తానే ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గత 20 సంవత్సరాల నుంచి డ్వాక్రా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే కొన్ని సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యతల్లో ఉన్న వ్యక్తి తమ పరిధిని దాటి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళలు సమావేశాలకు హాజరైన సమయంలో అనవసరంగా మాట్లాడటం, వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం, అవసరం లేని ప్రశ్నలు వేయడం, తమ మాట వినాలని ఒత్తిడి చేయడం వంటి వ్యవహారాలతో ఇబ్బందులకు గురించేయడంతో మహిళలు అసౌకర్యానికి గురవుతున్నట్లు కొందరు చర్చించుకుంటున్నారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వ్యక్తి ప్రవర్తన బాగాలేకపోవడం పట్ల మహిళా సంఘాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. బాధ్యతను మరిచిపోతే ఎలా..? గత 20 ఏండ్ల క్రితం డ్వాక్రా సంఘాలు మహిళల ఆర్థిక ఎదుగుదల




కోసం ఏర్పడిన వేదికలు. మహిళలకు ధైర్యం, ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉన్నవారే వారిని భయపెట్టి ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరిస్తే ఆ వ్యవస్థ లక్ష్యానికే విరుద్ధంగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమయం సందర్భం లేకుండా మహిళలకు ఫోన్ చేసి మీటింగ్ సమయంలో కాకుండా వేరే సమయంలో రాగలరా అనే చిలిపి ప్రశ్నలు వేస్తున్నట్లు కూడా చెప్తున్నారు. మహిళలతో గౌరవంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఏదైనా ఫిర్యాదు వస్తే సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించి, నిజం తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. మహిళల గౌరవం విషయంలో రాజీ పడొద్దు

పేద, మధ్యతరగతి మహిళలు ఎంతో నమ్మకంతో డ్వాక్రా సంఘాల్లో చేరుతున్నారు. వారి నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలకు భద్రత కల్పిస్తూ, సంఘాల కార్యకలాపాలు పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షణ పెంచాలని పలువురు కోరుతున్నారు. డ్వాక్రా సంఘాలపై పెత్తనం చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వ్యవహారాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన (జిఆర్సి) జెండర్ రిసోర్స్ సెంటర్ ను ఇలాంటి వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించేందుకు ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ఇట్టి బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు ఆ పెద్దమనిషి కనుసనల్లోనే ఉన్నట్లు కనిపిస్తుంది. ఇలాంటి వ్యవహారాలను పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకునేందుకు పర్యవేక్షణ చేయాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

# సామాజిక సేవకు అరుదైన డాక్టరేట్ అవార్డు
# చౌడాపూర్ మండల్ నుంచి ఢిల్లీలో సేవ గౌరవం

వికారాబాద్ జిల్లా వాసులకి సోషల్ సర్వీస్ సమాజ సేవకు విశేష కృషికి గుర్తింపు వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలవాసులు మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు న్యూఢిల్లీ కేంద్రంలో ఆర్ట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మ్యాజిక్ బుక్ అండ్ రికార్డ్స్ సంస్థ సామాజిక సోషల్ సర్వీస్ రంగంలో నిబద్ధతతో విశేష సేవలు అందిస్తున్న వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ బ్యాగరి వెంకటేష్ కు ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ అవార్డు పురస్కారం అందుకున్నారు న్యూఢిల్లీ కేంద్రంగా ఆర్ట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మ్యాజిక్ బుక్ అండ్ రికార్డ్స్ పీహెచ్‌హెచ్‌డీ సంస్థ వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ఏటా గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేస్తోంది సమాజంలో సోషల్ సర్వీస్ సామాజిక సవా విభాగంలో చేపట్టిన ప్రజాహిత నిర్వహణలో చూపిన ప్రతిభను పరిగణనలోకి తీసుకుని ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు బి.





వెంకటేష్ తో పాటు వివిధ హోదాలో గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న వాళ్ళు

1.జరుపుల వెంకట్

2)రావులపల్లి రాములు

3)విష్లావత్ బాల్యలు

గౌరవ డాక్టరేట్ అందుకున్నారు అనంతరం సామాజిక సేవా కేటగిరీలో దాఖలైన ఆయన ప్రొఫైల్‌ను నిశితంగా పరిశీలించిన సంస్థ పరిశోధక కమిటీ వారం రోజుల క్రితం అధికారికంగా ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసింది ఆదివారం నాడు న్యూఢిల్లీలో ఘనంగా జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో డాక్టర్ గీతాంజలి శర్మ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా అడ్వాకెట్ మ్యూజిక్ బుక్ రికార్డ్ చేర్మెన్ డాక్టర్ సీవి యాదవ్ జీ వివిధ సంస్థల ప్రతినిధుల చేతుల మీదుగా వివిధ హోదాలో గౌరవ డాక్టరేట్‌ను అందుకునున్నారు.

# దౌలాపూర్ రెవిన్యూ గ్రామ పరిది లో ఇంటి గ్రేటేడ్ స్కూల్ పేరుతో దళిత,

**పేదల భూములు తీసుకున్నందుకు గాను భూమికి భూమి ఇవ్వాలి లేదా ఎకరానికి 50 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఇప్పించగలరని**

**తాండూర్ మీూా మనోహర్ రెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చిన రైతులు,ప్రజా సంఘల నాయకులు.**

**యాలాల్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** ఈ రోజు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారి నివాసం (హైదరాబాద్) లో దళితుల,పేదల భూ సమస్య పరిష్కరించకుండా,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో తీసుకున్న భూములకు నష్టప రిహారం ఇవ్వలని,భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలనిలి
తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారిని కలిసిన రైతులు,ప్రజా సంఘల నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప,వీ౯ూా జిల్లా నాయకులు డప్పు, మహేందర్ మాట్లాడుతూ..యాలాల మండలం దౌలపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో ని సర్వేనెంబర్ 73 లో చెన్నారం,దౌలాపూర్ గ్రామాల దళిత,వడ్డె కులస్తుల పేద రైతులకు 25 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం 1980 సంవత్సరంలో సాగు చేసుకోవడానికి 11మంది కుటుంబాలకు 2 ఎకరాల చొప్పున 25 ఎకరాలు భూపంపిణి చేయడం జరిగింది.ఇట్టి భూమిలో గతం నుండి ఇప్పటి వరకు కబ్జా లో ఉండి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ముఖ్యమంత్రి గారి జిల్లాలో అభివృద్ధిపైతో



పేద,దళిత రైతుల భూములను తీసుకొని రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో రైతుల పొలాల నుండి పూర్తిగా ఎర్రమట్టిని తరలించి,దళిత పేదల భూమిని సాగు చేసుకోవడానికి వీలు లేకుండా చేసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పనులు చేస్తున్నారు.ఈ యొక్క భూమికి ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా పేద ప్రజల్ని మోసం చేస్తున్నారు.పాలకుల సహకారం తో రెవెన్యూ అధికారులు దౌర్జన్యం చేస్తూ కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారని అన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారంగా పేదల భూములు తీసుకున్నప్పుడు ప్రస్తుతం ధరలు అనుగుణంగా మూడింతాలు నష్టపరిహారం ఇవ్వలని అన్నారు.భూసేకరణ చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరించడం సరైంది కాదన్నారు.తమరు ఎమ్మెల్యే గారు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి దళిత,పేదల భూములకు నష్ట పరిహారం,భూమి భూమి ఇప్పించే విదంగా చూడాలని,రైతులు మరియు ప్రజా సంఘల నాయకులు కోరడమైనది.ఈ కార్యక్రమంలో రైతులు వెంకటయ్య,బాలరాజ్, పెద్ద.వెంకటయ్య చంద్రమ్మ,శ్రీనివాస్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

**మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి: మోమిన్ పేట్ ఎస్సై భరత్ భూషణ్**

మోమిన్ పేట్. సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి ) వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మోమిన్ పెట్ మండల ప్రజలకు మోమిన్ పెట్ ఎస్సై భరత్ భూషణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ భూషణ్ మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే మండపాల నిర్వాహకులు ముందస్తుగా సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండపాల్లో విద్యుత్ వైరింగ్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదేవిధంగా లౌడ్‌స్పీకర్లు, డీజేల వినియోగంలో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై భరత్ భూషణ్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని, ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. "వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. శాంతిభద్రతల పరిరక్షణకు మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని తెలిపారు . నిబంధనలు పాటిస్తూ పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలి" అని ఎస్సై భరత్ భూషణ్ సూచించారు.



# సీఎం సహాయనిధి చెక్కును బాధితునికి అందించిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నా నాగేశ్వరరావు



**ఉప్పల్,సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సహాయ సహకారం తో బాధితుడు జితేందర్ రెడ్డి అనారోగ్యం కారణముగా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా, మాజీ కార్పొరేటర్ ను కలవగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూ 2,00000/-రెండు లక్షల రూపాయల చెక్కును బాధితుడి భార్య భవాని కి చెక్కు అందించటం జరిగింది .. ఈ కార్యక్రం లో బిఆర్ఎస్ నాయకులు కేఎన్ చారి ,సురం శంకర్,చాంద్ పాషా, శరత్, శ్రీనివాస్ రెడ్డి ,యుగేందర్ రెడ్డి, కిషోర్ ,అవినాష్ తదితరులు పాల్గొన్నారు ....

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డెంటల్ క్లినిక్‌లో క్రిమినల్ ట్రెస్ పాస్ ధ్వంసం

**డాక్టర్ జి మన్మోహన్ చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డా. జి. మన్మోహన్, ప్రొప్రైటర్, మను మల్టీ స్పెషల్ డెంటల్ కేర్,చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత 2010 సంవత్సరం లో కిరాయి కి తీసుకొని తాను నిర్వహిస్తున్న డెంటల్ క్లినిక్‌కు సంబంధించి... 2022 లో రెంటల్ అగ్రిమెంట్ పూర్తి అయిన తర్వాత నుంచి భవన యజమానితో అద్దె వివాదం కోర్టులో పెండింగ్‌లో ఉందని తెలిపారు. 12.09.2026 రాత్రి భవన యజమాని రామచంద్రారెడ్డి, ఉమారాణి తదితరుల ప్రేరేపణతో నరేన్‌రెడ్డి,మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు క్లినిక్ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి,తనకు చెందిన డెంటల్ పరికరాలు,పార్టిషన్లు,రికార్డులు తదితరాలను ధ్వంసం చేసి,వస్తువులను బలవంతంగా బయటకు తరలించారని,సుమారు రూ.6 లక్షల నష్టం వాటిల్లిందని ఫిర్యాదుదారు ఆరోపించారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# ప్రయోగాత్మకంగా చెంత ఆకులతో వినాయకుడి విగ్రహాలు తయారుచేసిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్ట్ రాము నాగార్జునపు





**ఉప్పల్,సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :**ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ చిత్రకారుడు, కార్టూనిస్టు నాగార్జునపు రాము వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తన కళానైపుణ్యం తో గతంలో ఆవాలతో,కందిపప్పు,బియ్యం గింజపై,బియ్యపు గింజలతో,రావిఆకుపై ఎన్నో రకాల చిత్రాలను సృష్టించాడు అదేవిధంగా ఈ సంవత్సరం చింత ఆకుతో గణేష్ చిత్రాన్నిఅపురూపంగా తీర్చిదిద్ది ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.తన కళా ప్రతిభను నైపుణ్యాన్ని గుర్తించిన ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేశారని చెప్పారు, రాము మాట్లాడుతూ నా కళ ను ప్రపంచానికి చాటి చెప్పాలనిఈ విధంగా అనేక ఆకృలతోవివిధ చిత్రాలను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించాలని ప్రయత్నిస్తున్నా నని నాకు ప్రభుత్వం వారు సహకరిస్తే ఎన్నో రికార్డులు సాధించగలుగుతాననిమన రాష్ట్రానికే కాకుండా దేశానికే పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నా సంకల్పం అని తెలియజేశారు

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి

**మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్**

**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కాంగ్రెస్ నేత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి మైదానంలో లవ్ యువర్ నేబర్ లవ్ యువర్ సెల్ఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ నిర్వాహకుడు వాసు గౌడ్ నేతృత్వంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంపన్న ప్రతాప్, ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి భక్తులకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన గణపతి ప్రతిమలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీరు, పర్యావరణం కలుషితమవుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అందులో భాగంగా మట్టి గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సాయిబాబా యాదవ్, యాదగిరి, సురేష్, సత్యనారాయణ, హరి, కరణ్ సింగ్, వినోద్ గౌడ్, నాగరాజు, ఓంకార్, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై పోలీసుల నిర్బంధం ఎందుకు..?

**భూములు బలవంతంగా లాక్కోవద్దు**

**మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్**






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** పరిగి మండలం కాడ్లాపూర్ రైతుల భూముల వ్యవహారంలో ప్రభుత్వం, పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులన పరామర్శించేందుకు తాను వెళ్లే విషయం ముందుగానే తెలుసుకున్న పోలీసులు, రైతులను అక్కడి నుంచి తీసుకెళ్లారని, వారు ఎక్కడ ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రైతులను పరామర్శించేందుకు వెళ్లిన డా. మెతుకు ఆనంద్ జిల్లా ఎస్పీని కలిసి, అరెస్టు చేసిన రైతులకు కనీసం తాగునీరు కూడా అందించలేదని ఫిర్యాదు చేశారు. రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే రైతులు భూములు ఇచ్చారని చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆనంద్ విమర్శించారు. రైతులు భూములు ఇవ్వకపోయినా ఇచ్చారని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగా రైతులు బస్టాండ్ వద్ద ధర్నా చేస్తే, వారిని అర్ధరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనువైన భూములు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ కాడ్లాపూర్ రైతులను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్ జిల్లాకు చెందినవారైనప్పటికీ రైతుల పట్ల ఇలాంటి వైఖరి అవలంబించడం సమంజసం కాదన్నారు. రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఆనంద్, కాడ్లాపూర్ రైతుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల హక్కులను కాపాడే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

# వికారాబాద్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శు భాకాంక్షలు

**.మట్టి వినాయక విగ్రహాలను పూజించలలి ప్రకృతిని కాపాడాలి**

**.మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి వెంకటేష్.**




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 13 :** వికారాబాద్ జిల్లా ప్రజలందరికి స్వచ్ఛ ప్రకృతిని కాపాడదాం అని సందేశంతో విఘ్నేశ్వరుడి కరుణతో ప్రజలందరికీ విఘ్నాలు తొలగి సుఖసంతోషాలు కలగాలి జిల్లా ప్రజలు ప్రశాంతంగా సుఖ సంతోషాలతో వినాయకుడి ఆశీస్సులు ఉండాలి వేడుకలు మరింత శోభాయమానంగా జరిగేలా గణపతి మండపాల దగ్గర అందరు కలిసి మేలసి ఉండాలి మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అని వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ బి వెంకటేష్ వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ బి వెంకటేష్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం ప్రతి ఒక్కరికీ ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలందరికీ విఘ్నాలు తొలగి సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో అందరికి మంచి కలగాలని ఆకాంక్షించారు మనందరం ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే అతి పెద్ద పండుగల్లో వినాయక చవితి ప్రథమంగా ఉంటుందని అన్నారు పండుగ ప్రాముఖ్యతను మరింత పెంపొందించేలా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని

ఆకాంక్షించారు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు వినాయక చవితి ఉత్సవాలు నిబంధనలు పాటిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించాలని సూచించారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని మట్టి వినాయక విగ్రహాలను పూజించలని ప్రకృతిని కాపాడాలన్నారు వికారాబాద్ జిల్లా ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# లోక్ అదాలత్‌లో 2,132 కేసులకు పరిష్కారం

**సైబర్ నేరాల 15 కేసుల్లో రూ.9.54 లక్షల రిఫండ్‌కు ఆదేశాలు**

**జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** జాతీయ లోక్ అదాలత్‌లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,132 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, ఈ-పెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించారు. మొత్తం పరిష్కరించిన కేసుల్లో 348 రాజీ కుదిరిన ఎఫ్ఐఆర్ కేసులు, 427 ఈ-పెట్టి కేసులు, 1,357 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నాయి. అదేవిధంగా సైబర్ నేరాలకు సంబంధించిన 15 కేసుల్లో రూ.9,54,226 నగదుకు రిఫండ్ ఆర్డర్లు పొందినట్లు పోలీసులు తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి, కక్షిదారులతో సమన్వయం చేశారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. పరస్పర అంగీకారంతో లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఆర్థిక వ్యయం, న్యాయపరమైన శ్రమ తగ్గుతాయని తెలిపారు. ప్రజలు రాజీపడదగిన కేసుల్లో లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ న్యాయ పరిష్కార వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# వాడు ఎవడు మూవీ షూటింగ్ ప్రారంభం





**శామీర్ పేట్, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి కొల్తూరు వార్డు లోని శ్రీరామ ఆలయ ఆవరణలో తెరకెక్కుతున్న " వాడు... ఎవడు...? సినిమా షూటింగ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. దర్శకుడు గడ్డం ప్రేమ్ రాజ్, నిర్మాత రామ్ కొబ్బరికాయ కొట్టి చిత్రీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా దర్శకుడు గడ్డం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ, వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా సినిమా రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిర్మాత రామ్ మాట్లాడుతూ, నాణ్యమైన నిర్మాణ విలువలతో సినిమాను తెరకెక్కిస్తున్నామని, చిత్ర బృందం సమిష్టి కృషితో మంచి విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ప్రొడ్యూసర్ చీర్ల మహేష్, సీనియర్ కెమెరామెన్ శేఖర్, మ్యూజిక్ డైరెక్టర్ గడ్డం ఉదయ్, కెమెరామెన్ పరశురాం, ప్రొడక్షన్ మేనేజర్ గడ్డం శ్యాంప్రసాద్, నటులు వెంకటేష్, జోసెఫ్, బాలనటులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి: మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్





**పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు. దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం రజిత వెంకటేష్ ఉచితంగా మట్టి గణపతి లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రజిత వెంకటేష్ మాట్లాడుతూ పండుగలు పర్యావరణానికి మేలు చేసే ఆలోచనతో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండపాలలో ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి నాయకులు గనిమోని శ్రీనివాస్, బుర్కని బాలు, రాజేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు సురేఖ రెడ్డి, లక్ష్మి రాంచెంద్ర రెడ్డి,నివాస్ చారి మల్లేష్, గణేష్, వంశీ, సిద్దు శ్రీకాంత్, రాజు తోపాటు కాలనీవాసులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో జగిత్యాల -- బాంసెఫ్ 13వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేద్దాం

**పరిగిలో కరపత్రాల ఆవిష్కరణ**

**పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** బాంసెఫ్ 13వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఆదివారం పరిగిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2027లో నిర్వహించనున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌ను తప్పనిసరిగా ప్రవేశపెట్టి, కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు వాటా కల్పించాలని కోరారు. అదేవిధంగా, దేశంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం ఈవీఎం యంత్రాలను తొలగించి బ్యాలెట్ పేపర్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు కోళ్ల జనార్ధన్ గౌడ్, బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్ట్యా నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్, భారత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్య నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, తెలంగాణ ఉద్యమకారుడు రామన్న మాదిగ, డీబీఎఫ్ రాష్ట్ర నాయకుడు నర్సింలు, మూడవత్ రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో గణపతిని కొలుద్దాం..బాధ్యతతో పర్యావరణాన్ని కాపాడుదాం

**మట్టి గణపతిని ప్రతిష్ఠించండి.. ప్రకృతిని కాపాడండి**

**చౌడాపూర్ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 13 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చౌడాపూర్ మండల ప్రజలందరికీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.రసాయన రంగులు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై ప్రకృతికి నష్టం కలిగే అవకాశం ఉందని,అందుకే సహజసిద్ధమైన మట్టి గణపతులను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వినాయకుడి పూజతో పాటు ప్రకృతిని పూజిద్దాం.మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడలని ఆయన అన్నారు.గణేశుడి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# కంటోన్మెంట్ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ కృషి అభినందనీయం

**జంపన్న ప్రతాప్, జయరాం వ్యాయామశాల అసోసియేషన్ సభ్యులు**



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, జయరాం వ్యాయామశాల అసోసియేషన్ సభ్యులు తెలిపారు.బోయిన్‌పల్లి లోని పురాతన జయరాం వ్యాయామశాలలో ఆదివారం అసోసియేషన్ సభ్యులు శాంతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంతంలో సామాజిక భవనాల నిర్మాణంతో పాటు బోయిన్‌పల్లిలో ఎంతో పురాతనమైన జయరాం వ్యాయామశాల పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ నిరంతరం చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, సాయిబాబా, దామోదర్ గౌడ్, గిరి గౌడ్, పోతురాజు శు భం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు. అధికారులు. ఉద్యోగులు.వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపిన కృష్ణ యాదవ్.



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అధికారులు ఉద్యోగులు,కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ ఏకదంతున్ని ప్రార్థించిన ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు..

# ప్రజా సేవలో టీ వీ జీ సేన ఆత్మీయ సమ్మేళనం


**ఉప్పల్ శిల్పకళా వేదికలో ఘనంగా ఏర్పాట్లు**






**ఉప్పల్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** ఉప్పల్ శిల్పకళా వేదికలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ కుమారుడు తూళ్ళ వీరేందర్ గౌడ్ తన ప్రత్యేక వృద్ధము టీవీ జె సేనగా ఏర్పాటు చేసుకొని ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతినిత్యం తన బృందము తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలను కాకుండా ఇతరత్రా ఏరియాలలో జరిగే ప్రమాదకరమైన ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని తోడ్పాటు పడుతుందని ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంటుందని తమ సందేశం సందేశంలో తెలిపారు ముఖ్యంగా తన బృందం ఇంకా ముందు ముందు పని చేసే పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి ఏ పనులు చేసిన అధికార పరంగా చేస్తే ఇంకా గుర్తింపు ఉంటుందని ప్రజల అవసరాలను మనం పూర్తిగా తీర్చినవారము అవుతామని ఉద్దేశంతో టీవిజే సేన ఉంటుందని తెలియజేశారు, నేను ఏ పని చేసినా ముందుగా మా తండ్రిగారైన చూడల దేవేందర్ గౌడ్ గారి దీవెనలతో ముందుకు నడుస్తున్నానని ఆయన సన్నిహితులు స్నేహితులు అభిమానులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తనకు సహాయ సహకారాలు అందించాలని అందిస్తారని ఈ సందర్భంగా అందరి మన్ననలు కోరుకుంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు మాజీ టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు ప్రస్తుత బీజేపీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు, చివరగా వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పలు సేవా కార్యక్రమాలను ఉద్దేశించి చిత్ర గీతాన్ని రిలీజ్ చేశారు,

# ఉప్పల్ మెన్ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు




**ఉప్పల్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గానామృత రాగ వాహిని గురు వర్యులు లక్ష్మి కృష్ణ ప్రియా బృందం సంగీత కచేరి ఆద్యంతం అలరించింది. గోవిందా గోవిందా, పలుకే బంగారమయేహ్నా, గోవిందా హరి జై, శ్రీ రామచంద్ర కృపాలు, పాహిమాం జానకి, జయ జయ దేవి లాంటి పలు కీర్తనలను విరాజిత, శ్రీనిధి, సౌజన్య, వరలక్ష్మి, ఇందులకేహ, సమాహితః, అలేఖ్య నందిత మొదలైన వారు ఆలపించి మెప్పించారు. వీరికి వినయ్ కృష్ణ వయోలిన్ పై,,సీత మహాలక్ష్మి, మృదంగ సహకారం అందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కొండా సురేఖకు 'పెద్ద బాధ్యత' ఏంటది?



**వరంగల్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రమే వారు హనుమకొండలోని రాంనగర్ నివాసానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కార్యకర్తలకు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని కొండా మురళి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈసమావేశంలో నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రానున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కీలక బాధ్యత అప్పగిస్తారా?**

సమావేశం అనంతరం కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కలిసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈపర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది. ఢిల్లీలో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, వరంగల్ ప్రాంతంలో పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశముందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, సురేఖకు కీలక బాధ్యత అప్పగించే అంశంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బాధ్యతను అప్పగించనున్నారా? లేక పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ప్రత్యేక పాత్ర కల్పించనున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే ఢిల్లీ పర్యటన పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందేనని నాయకులు అంటున్నారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కొండా దంపతులతో మాట్లాడారు. ఈనేపథ్యంలో ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆ భేటీలో రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితులు, కొండా దంపతుల రాజకీయ పాత్రపై చర్చ జరిగినట్లు సమాచారం. అప్పటి నుంచే సురేఖకు పార్టీపరంగా కొత్త బాధ్యత దక్కవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. మరోవైపు, కొండా దంపతులకు వరంగల్ జిల్లాలో ఉన్న రాజకీయ ప్రభావాన్ని పార్టీ అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటోందని వారి అనుచరులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు, కేడర్‌ను సమన్వయం చేసేందుకు సురేఖ సేవలను వినియోగించుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఇవన్నీ ప్రస్తుతానికి పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చలేనని, అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే అసలు విషయం స్పష్టమవుతుందని నాయకులు చెబుతున్నారు. దీంతో ఆదివారం రాంనగర్‌లో జరగనున్న కార్యకర్తల సమావేశం, అనంతరం కొండా సురేఖ ఢిల్లీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కొండా దంపతులు చేసే వ్యాఖ్యలు, ఢిల్లీ పర్యటనపై వెల్లడించే వివరాలు, పార్టీ అధిష్టానంతో జరిగే చర్చలపై కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# వడివడిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు పనులు

**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగవంతం**

**వారం రోజుల్లో ముగ్గురు నోడల్ అధికారుల నియామకం**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆధ్వర్యంలో సమీక్ష**



**న్యూఢిల్లీ:** రక్షణ, వాణిజ్యపరంగా అత్యంత వ్యూహాత్మకమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పురోగతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ భేటీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు అమలును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రక్షణ శాఖ, పౌరవిమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రాంతీయ వైమానిక అనుసంధాన మెరుగుదలకు ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**రక్షణ శాఖ సంపూర్ణ సహకారం..**

దేశ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతమైన ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అభివృద్ధికి రక్షణ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక ముందడుగు పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ కోసం 2.75 కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మాణం అవసరమని తేల్చారు. ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధీనంలో 369.45 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు.

# పెసరకు దక్కని మద్దతు ధర

**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1.60 లక్షల ఎకరాల్లో పెసర సాగు**

**ప్రభుత్వ కేంద్రాలు ఏర్పాటు కాక వ్యాపారుల ఇష్టారాజ్యం**

**నాఫెడ్‌కు లేఖ రాసి చేతులు దులుపుకున్న మార్క్‌ఫెడ్**



ఖమ్మం: ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకున్నా, అడపాదడపా కురిసిన వర్షాలతో సాగు చేసిన పెసర పంటకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు లేక కేంద్ర ప్రభుత్వం క్వింటాకు నిర్ణయించిన రూ.8,780 ధర దక్కక, వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారుల తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో పెసర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్‌కు మార్క్‌ఫెడ్ లేఖ రాసి చేతులు దులుపుకుంది.

**గణనీయంగా పెరిగిన సాగు**

రాష్ట్రంలో పెసర సాధారణ సాగు విస్తీర్ణం 64,610 ఎకరాలుగా అంచనా వేశారు. గత ఏడాది 61,348 ఎకరాల్లోనే సాగైంది. కానీ ఈసారి అంచనాలకు మించి 1,60,182 ఎకరాల్లో సాగు చేశారు. వర్షాభావంతో మెట్టతోపాటు తరి పంటలు లేని చోట రైతులు పెసర సాగు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ఏడాదితో పోలిస్తే 98,834 ఎకరాల్లో అదనంగా పంట సాగవగా.. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. పంట చేతికి వచ్చి నూర్పిడి చేస్తున్న రైతులు వ్యవసాయ మార్కెట్లకు తీసుకొస్తున్నారు. అయితే, ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా రెండు క్వింటాళ్లు దాటలేదు. ఈ పంటకు కూడా మద్దతు ధర లేక రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.

**మద్దతు ధర హుష్**

కేంద్ర ప్రభుత్వం పెసర క్వింటాకు రూ.8,780 మద్దతు ధర ప్రకటించింది. ఈ ధర మార్కెట్లలో ఎక్కడా దక్కడం లేదు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోనే పరిశీలిస్తే గత నెల 14న కొనుగోళ్లు ప్రారంభం కాగా క్వింటాకు గరిష్టంగా రూ.7,600, రూ.3,400 కనిష్ట ధరగా నమోదైంది. అంటే గరిష్ట -- కనిష్ట ధరకు మధ్య వ్యత్యాసం క్వింటాకు ఏకంగా రూ.4,200 తేడా ఉంది. ఈనెల 1న గరిష్టంగా రూ.7,600 పలకగా.. కనిష్ట ధర రూ.3,400కే పరిమితమైంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర ఒక్క క్వింటాకూ దక్కలేదు.

# అభివృద్ధి పేరుతో గోదావరిఖనిలో వివాదాస్పదంగా చెట్ల నరికివేత

**రామగుండం మున్సిపల్ అధికారులపై స్థానికుల నిలదీత**

**కోల్ :** 'వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని' అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యావరణ సందర్భంలో ప్రజలకు హితబోధ చేస్తుంటారు.. ఇవన్నీ ఉచిత సలహాలేనా..? ఆ సూచనలు ప్రజలకు తప్ప తమకు కాదన్నట్టుంది రామగుండం నగర పాలక అధికారుల ధోరణి. పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిస్తూ, ప్రాణవాయువు అందించే వృక్షాల నరికివేత చర్యల పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ ఆలయం వద్ద 70 యేళ్ల నాటి భారీ వృక్షంను నేలమట్టం చేశారు. అలాగే బస్టాండ్ సమీపంలోని చెట్లను అభివృద్ధి పనుల పేరుతో నరికివేశారు. ఈ చర్యలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సంఘటన మరువకముందే తాజాగా రెండు రోజుల క్రితం గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల యేళ్ల నాటి భారీ వృక్షాలను సరికివేయడం వివాదాస్పదంగా మారింది. అధికారుల తీరుపై సామాజిక మాధ్యమం వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులే ఇలా చెట్లను నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సామాన్యులు చెట్లను నరికితే కేసులు, జరిమానాలు విధించే నగర పాలక అధికారులకు ఇవి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి హుంకరిస్తే అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవాల్సిందేనా అని విమర్శిస్తున్నారు.



ఇప్పటికే చుట్టూ పరిశ్రమల ప్రభావంతో కాలుష్యపు కబంధపు హస్తంలో చిక్కుకున్న రామగుండంలో పర్యావరణంను పెంపొందించాల్సింది పోయి భారీ వృక్షాలను నరుక్కుంటూ పోతే గాలి నాణ్యత, ఉష్ణోగ్రతలు, నీడ, పచ్చదనంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందనీ, వేసవిలో ప్రకృతి ప్రయోజనాలు కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ప్రకృతి విధ్వంసం కు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన బాధ్యులపై పర్యావరణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గణేష్ ఉత్సవాలను కులమత బేధాలు లేకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం**



**బంట్వారం 13 (ప్రజా జ్యోతి):** బంట్వారం గ్రామ ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అన్ని వర్గాల ప్రజలు కుల మత భేదాలు లేకుండా ఐక్యంగా నిర్వహించాలని గ్రామ సర్పంచ్ డి, మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి దినపత్రికతో మాట్లాడుతూ,,,, వినాయక చవితి ఉత్సవాలు కేవలం మతపరమైన వేడుకలు మాత్రమే కాదని, ఇది ఆయా గ్రామాల్లో భక్తి ఐక్యత పెంపొందించే పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు డీజే, మద్యం, అసభ్య డాన్సులకు దూరంగా ఉండి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని పోలీస్ వారి సూచనలు తప్పకుండా పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండప నిర్వాహకులు చర్యలు తీసుకొని గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు,

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది. గతంలో ఒక బ్రీఫింగ్ మీటింగ్‌కే రూ. 13.59 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతేడాది రాష్ట్ర అసెంబ్లీ 149 గంటలపాటు జరిగిందని పీఆర్‌ఎస్ నివేదిక చెబుతోంది.

# ఆ యాప్‌రం ఎక్కువే!

**వివాహేతర సంబంధాల యాప్**

**వినియోగంలో టాప్--5లో హైదరాబాద్**

**డేటా దుర్వినియోగం, సైబర్ నేరగాళ్ల ముప్పు పొంచి ఉందంటున్న పోలీసులు**

**సమస్యలకు ఇలాంటి యాప్‌లు పరిష్కారం కాదంటున్న మానసిక వైద్య నిపుణులు**

**హైదరాబాద్:** వివాహేతర సంబంధాల యాప్‌ల వినియోగంలో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాద్ ఉన్నట్లు తేలింది. డిస్క్రీషన్ డేటింగ్(రహస్య డేటింగ్) పేరిట వివాహేతర సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కెనడాకు చెందిన ఓ యాప్ అడ్డాగా మారింది. తాజాగా ఆ విదేశీ యాప్ సంస్థ ప్రకటించిన తాజా గణాంకాల ప్రకారం దేశంలో 5 లక్షల మందికిపైగా యాక్టివ్ యూజుర్లు ఉండగా.. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 1.10 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. యూజర్ల సంఖ్య ఆధారంగా దేశంలోనే టాప్--5 నగరాల్లో భాగ్యనగరం ఉందని కంపెనీ పేర్కొంది. ఐటీ కారిడార్లు గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల నుంచే 60 శాతం ట్రాఫిక్ తమ యాప్‌నకు వస్తోందని వెల్లడించింది. మొత్తం యూజర్లలో 68 శాతం మంది 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారు ఉంటున్నారట. కొన్ని నివేదికల ప్రకారం..ఈ యాప్ కొత్త సబ్‌స్క్రైబర్లలో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉంది.

**యాప్ ఫీచర్లలో గోప్యత**

ఇండియా యూజర్ ట్రెండ్స్ అండ్ డేటా ప్రైవసీ నివేదిక ప్రకారం.. ఈ యాప్ అందించే రహస్య ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఫొటోలను బ్లర్ చేసుకొనే అవకాశం ఉండటం, క్రెడిట్ కార్డులతో చెల్లింపుల విధానం, బ్యాంక్ స్టేట్‌మెంట్లలో యాప్‌ పేరు కనిపించకుండా బిల్లింగ్ చేయడం వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల ఇది ఇలాంటి కార్యకులాపాలకు పాల్పడేవారికి ఆకర్షణీయంగా మారుతోంది.

**పోలీసులు, సైబర్‌నిపుణుల హెచ్చరికలు**

డేటింగ్ యాప్‌ల కోసం వెంపర్లాడే వారిని సైబర్‌నేరగాళ్లు బెదిరించి దోచుకొనే ప్రమాదం ఉందని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. సైబర్ క్రైమ్ గణాంకాల ప్రకారం డేటింగ్ యాప్‌లుకు సంబంధించిన ఫిర్యాదులు మూడేళ్లలో 40% పెరిగాయి. మరోవైపు డిజిటల్ గోప్యతకు 100% గ్యారంటీ ఉండదని, బ్లాక్‌మెయిల్, ఆర్థిక మోసాల ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వివాహేతర సంబంధాల వల్ల సామాజికంగా, మానసికంగా ఎదురయ్యే పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వైవాహిక బంధాలు బలహీనపడ్డాయని డేటింగ్‌యాప్‌లను ఆశ్రయించడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని చెబుతున్నారు.

## టి.జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరికలు



**జగిత్యాల :** బీఆర్‌ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్‌ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్‌ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.